# కర్నూలు | నంద్యాల
# వార్త
25 జూన్ 2025 బుధవారం పేజీలు 4


## తప్పులులేని ఓటర్ల జాబితా తయారీకి.. సహకరించండి : డిఆర్ఓ రామునాయక్

నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లాలో తప్పులులేని ఓటర్ల జాబితాతయారీకి రాజకీయపార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ కోరారు. మంళవారం డిఆర్ఓ చాంబర్‌లో గుర్తింపుపొందిన రాజకీయప్రతిఇనిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అందరు సహకరించాలన్నారు. ఓటర్ల జాబితాలోని మృతులు, మార్పులు, చేర్పులు బూతుస్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఎఆర్ఓలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలకు సంబంధించి సమావేశంలో చర్చించారు.



అనంతరం సమావేశంలో రాజకీయపార్టీలు హోంఓటింగ్ శాతాన్ని పెద్దఎత్తున అమలు చేయాలని కోరారు. పోస్టల్‌బ్యాలెట్‌లో గెజిటెడ్ అధికారి సంతకం, జిల్లాలో గిరిజనులు, చెంచుజనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓటింగ్ అవగాహన కలి ్పంచడంతో పాటు మృతులు, నకిలీ ఓటర్లు లేకుండ చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయపార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగ సూపరిండెంట్ జయప్రసాద్, ఇంచార్జి ఎఓ సుభాకర్, బిఎస్‌సి పార్టీప్రతినిధి కొట్టంశ్రీనివాసులు, కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధి సయ్యద్‌రిజాద్‌బాష, టిడిపి తరపున కె.శివరాంరెడ్డి, వైకాపా తరపున సాయిరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి చదువు చెప్పే అధ్యాపకులు... మూగరోధనకు చదువు చెప్పండి...

**: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో వరుసుగా సేదతిరుగుతున్న గోమాతలు**

**: మా యజమానులు రోడ్డుపై వదిలివేయడంతో మాకు దిక్కులేక చదువులమ్మ చెంతకు చేరాం..**

**: మీరైనా మాకు చదువు చెబుతారా లేక మా యజమానులకు అప్పగిస్తారా..**

**ఆత్మకూరు, జూన్24, ప్రభాతవార్త:**
విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్ది అధ్యాపకులు తమ దగ్గర ఉన్న విద్యాభోదనను ఎందరికో అందించి ఉన్నత స్థాయిలో మంచి ఉజ్వల భవిష్యత్‌ను అందించిన అధ్యాపకులకు ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూగ జీవాలు మాకు చదువు చెప్పంటి అంటూ కళాశాల ఆవరణంలో గోమాతలు చదువుల తల్లి సరస్వతి దేవిని ఆశ్వాదిస్తూ ప్రశాంతంగా కళాశాల ఆవరణం ముందు నిలిచాయి. ఒకవైపు ఇంటర్ విద్యార్థులు మోరోవైపు సెకండ్ ఇయార్ విద్యార్థులు ఈ కళాశాలలోనే నూతనంగా విద్యాబోధనకు రావడం జరుగుతుంది. అయితే అధ్యాపకుల అందరి సమక్షంలో కళాశాల ఆవరణంలో గోమాతాలు పెద్దఎత్తున్న నిలవడం మరో విశేషం. మా మూగరోధన అధ్యాపకులైన చెప్పలేని విదంగా ఉందంటూ కనీసం మీరైనా స్పందించి మా యాజమానులకు అప్పగిస్తే మేము ఇలా రోడ్లపై ఎక్కడా పడితే అక్కడా ఉండేది లేక మూగజీవాల రోదన అధ్యాపకులకు తెలిసే విదంగా కళాశాల ఆవరణంలో మంగళవారం ప్రభాతవార్త కెమెరాలో బందించడం జరిగింది.




## వైన్స్‌ల వద్దే.. సిట్టింగ్..!

- యధేచ్ఛగా పర్మిట్ రూమ్లు
- అనుమతిలేకపోయినా నిర్వహణ
- నిబంధనలకు పాతరేస్తున్న వైన్ షాపులు
- ఎమ్మిగనూరు డాబాల్లోనూ.. సిట్టింగ్ లు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- ఫిర్యాదులు అందుతున్నా చర్యలు నిల్





వైన్ షాపుల నిర్వాహకులు నిబంధనలకు పాతరేస్తున్నారు. కూటమి నూతన ఎక్సైజ్ పాలసీ లో పర్మిట్ రూమ్లకు అనుమతి లేకపోయినా యధేచ్ఛగా వైన్స్ ల వద్దే ఏర్పాటు చేసుకుని మరీ బహిరంగంగా తాగిస్తున్నారు. జిల్లా తో పాటు పలు మండలాల్లోని పలు మద్యం దుకాణాల నిర్వాహకులు వైన్ షాపుల వద్ద అనధికారిక పర్మిట్ రూములను ఏర్పాటు చేశారు. ఇలా అన్ని వైన్ షాపుల వద్ద పర్మిట్ దందా కొనసాగుతోంది. ఆయా దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు దుకాణ నిర్వాహకులు ఏర్పాటు చేసిన రూములలో మద్యం సేవిస్తున్నారు. మరి కొంతమంది ఎమ్మిగనూరు పట్టణంలోని వైన్స్ షాపుల పక్కనే ఉన్న (డాబాలను) ఆశ్రయించి మద్యం సేవిస్తున్నారు ఇది అందరికీ కనిపిస్తున్న బహిరంగ రహస్యం. అయితే ఇది ఎక్సైజ్ అధికారులకు మాత్రం కనిపించడం లేదు. మద్యం దుకాణాల నిర్వాహకులు అందించే మామూళ్ల మత్తులో ఆ అధికారులకు సిట్టింగ్ రూములు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

కర్నూలు ప్రతినిధి, జూన్ 24 ప్రభాతవార్త :

**మద్యం దుకాణాలా.. లేక బార్లా.. అని ప్రశ్నిస్తున్నారు..?**

అక్కడే కొని.. అక్కడే తాగే వెసులు బాటు వల్ల కొన్ని చోట్ల ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. వీటిపై ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని మద్యం దుకాణాల వద్ద లేక పోయినా" సిట్టింగ్ రూమ్లు ఏర్పాటు చేసుకోండి, మామూళ్లు మాకు ఇవ్వండి" అని కొందరు అధికారులు ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే పంథాలో ఆ దందా సాగితే ప్రభుత్వానికి అప్రతిష్ట రాక తప్పదని చెప్పడంలో సందేహం లేదు. 2014 2019తో పాటూ అంతకముందు కూడా ప్రైవేటు మద్యం షాపుల పాలసీలో పర్మిట్ రూమ్లు ఉండేవి. షాపు పక్కనే మద్యం తాగేందుకు చిన్న గది (పర్మిట్ రూమ్)ను ఏర్పాటు చేసేవారు. అక్కడ కుర్చీలు, బల్లలు లేకుండా కేవలం నిల్చొని మద్యం తాగేందుకు మాత్రమే అనుమతి ఉండేది. మద్యం షాపు యజమానులు అక్కడ వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు, స్నాక్స్ వంటివి విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం వచ్చేది. అలాగే పర్మిట్ రూమ్ల వల్ల మద్యం విక్రయాలు పెరిగేవి అని చెబుతుండేవారు. ఈ పర్మిట్ రూమ్ ల వల్ల వ్యాపారికి, ప్రభుత్వానికి మరింత ఆదాయం సమకూరేది. ఇప్పుడు పర్మిట్ రూమ్లు లేకపోవడంతో ఆ ఆదాయం తగ్గింది. అయితే మద్యం షాపుల దగ్గర పర్మిట్ రూమ్లు పెట్టుకోవాలంటే లైసెన్సీ అదనంగా ఏడాదికి రూ. లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దాదాపు అందరూ పర్మిట్ రూమ్లు కావాలనే అడుగుతారు. అందుకనే ప్రభుత్వం పర్మిట్ రూమ్ ల ప్రతిపాదనను తిరస్కరించింది. ఇపుడు అనధికాకరికంగా పర్మిట్ రూమ్లు నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు, అసాంఘిక శక్తులకు ఊతమిస్తున్నారు.

**నూతన పాలసీలో పర్మిట్ రూంల రద్దు..!**

నూతన మద్యం విధానం ప్రకారం లిక్కర్ షాపులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. లిక్కర్ షాపు లైసెన్సులను లాటరీ పద్దతిలో వారికి కేటాయించారు. అయితే సాధారణంగా లిక్కర్ షాపుల వద్ద మద్యం తాగేవారు..


• వివరాలు 2లో


## శ్రీశైల మల్లన్న బీద.. భక్తులకు తీపి కబురు..!



శ్రీశైలంప్రాజెక్టు, జూన్24, ప్రభాతవార్త :
శ్రీశైలం మల్లన ్న బీద భక్తులకు జులై 01వ తేది నుండి ఉచితంగా స్పర్శదర్శనంను కల్పి స్తునట్లు శ్రీశైలదేవ స్థానం ఈఓ ఎం.శ్రీని వాసరావు తీపి కబురు తెలిపారు. గతంలో మాదిరిగానే మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు రోజులపాటు మధ్యాహ్నం గం.1.45ల నుంచి 3.45వ వరకు సమయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ రోజులలో 2గంటల పాటు స్పర్శదర్శనం కొనసాగుతుందని పేర్కన్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ శ్రీమల్లికార్జునస్వామి వారిని స్వయంగా స్పర్శించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందడం జరుగుతుందన్నారు. సామాన్య భక్తులు ఎటువంటి రుసుము చెల్లించకుండా స్పర్శదర్శనం చేసుకునేందుకు అవకాశం కలి ్పంచబడుతుందని వివరించారు. ఉచిత స ్పర్శదర్శనంలో కూడా జవాబుదారితనం మరియు పారదర్శకత కొసం కొత్తగా టోకన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఏరోజుకారోజు కౌంటర్లలలో టోకేన్లు జారి చేయడం జరుగు తుందని తెలిపారు. రోజుకు 1000 మంది నుండి 1200 టోకన్లు జారి చేయబడుతాయన్నారు. భక్తులు సంప్రదాయ దుస్తులను ధరించవలసిందిగా కొరారు. శ్రీశైలంఓ జరిగే పండుగ పర్వదినాలల్లో నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఎప్పుడైన ఊహించని విదంగా అధిక సంఖ్యాలో భక్తులు ఆలయానికి విచ్చేసిన సందర్భంలో కూడా ఈ స్పర్శదర్శనం నిలుపుదల

## నేటి తరానికి కనిపించని నీడలు.. గ్రామీణ క్రీడలు..!

- ఆధునిక టెక్నాలజీతో..అంతరించిపోతున్న గ్రామీణ ఆటలు..
- టీవిలు, స్మార్ట్‌ఫోన్‌ల ప్రభావమే కారణం..
- ఇండోర్‌గేమ్స్‌కే పిల్లలు పరిమితం..
- ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువు..

కోసిగి, జూన్ 24. ప్రభాతవార్త
ఆధునిక టెక్నాలజీ ధాటికి గ్రామీణ ఆటలు కనుమరుగవుతున్నాయి.. ఇండోర్ క్రీడలే కాకుండా గ్రామీణ క్రీడలపై పిల్లల్లో ఆసక్తి పెంచి వాటిపై ఆదరణ కలిగించేలా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..నేటి తరానికి గ్రామీణ క్రీడలు అంటే కూడా తెలియని పరిస్థితి నెలకుంది.. కనీసం ఇంటి వద్దఆడే ఆటలు, క్రీడలను తల్లి దండ్రులు నేర్పించాలి..ఆటలంటే ఏమిటి, వాటి వలన కలిగే ప్రయోజనా లను పిల్లలకు వివరించాల్సిన బాధ్యత ఉంది..



**నాడు ఆదరణ :** ఒకప్పుడు టీవీలు రాని రోజుల్లో ఆటలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది..ఆట విడుపుకు కబడ్డీ ఆడేవారు. మహిళలు "తొక్కుడుబిళ్ల, అష్టచెమ్మా, బొంగరాలు, తాడుఆట, చెమ్మా చెక్కా చేరడేసి మొగ్గా" లాంటి ఆటలతో కాలం గడిపేవారు. రాను రాను రాజు గారి గుర్రం గాడిదయిందనట్లుగా గ్రామీణ క్రీడలు అడ్రస్సు లేకుండా పోతున్నాయి.. ప్రస్తుత తరుణంలో పిల్లలు, యువత టీవీలు, స్మార్ట్‌ఫోన్‌ల మోజులో పడిపోతున్నారు.

**ఆటలతో ఆరోగ్యం :**
ఆటలతో ఆరోగ్యం మెరుగుపడుతోంది..అష్టాచెమ్మా ఆడితే మెదడు చురుకుగా మారుతుంది.. తొక్కుడుబిళ్ల, కబడ్డీ, సీసం గోళీలు లాంటి ఆటలు ఆడితే శారీరక ఆనందం కలుగుతోంది.. ప్రస్తుతం మన గ్రామాల్లో చిన్న పిల్లలు సైతం ఆటలు ఆడడం లేదు. అంతా కంప్యూటర్ గేమ్స్, వీడియో గేమ్స్ లాంటి ఇండోర్ గేమ్‌లకే పరిమితమై పోతున్నారు. ఫలితంగా ఊబకాయాలుగా, మందబుద్ధి కలవారుగా మారుతున్నారు.

**పూర్వవైభవం తీసుకురావాలి :**
గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావాలి. రోజుకు కనీసం ఓ గంటైనా ఆటలాడితే మనుసు తేలిక పడుతోంది. పిల్లలు సూక్ష్మబుద్ధితో ఆలోచిస్తారు. ఆదిశగా అందరూ గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించి పూర్వవైభవం తేవాలి..

**ప్రోత్సాహం కరువు :** నేటి పరిస్థితిలో ఆటలను ఎవరూ ప్రోత్సాహించడం లేదు. కనీసం తల్లిదండ్రులైనా వారిలో సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ప్రోత్సాహించాడానికి వెనుకాడుతున్నారు. ఫలితంగా వారికి ఆటలంటే ఇష్టం, తాపత్రయం కలుగడం లేదు. దీంతో గ్రామీణ క్రీడల మనుగడ ప్రమాదంలో పడిపోయే అవకాశం ఉంది..

**పల్లెల్లో ఆటలు కరుమరుగయ్యాయి:**
కోడి ఉరుకుందప్ప, మాజీ పోస్టుమాస్టర్..
పల్లెల్లో నెలకున్న గ్రామీణ ఆటలు కనుమరుగుతున్నాయి. భవిష్యత్తులో పిల్లలు గ్రామీణ క్రీడలను మరిచిపోయే అవకాశం ఉంది. ఒకప్పుడు వేసవి సెలవులు వచ్చాయంటే కబడ్డీ, సీసం గోళీలు, అష్టాచెమ్మా, తాడు ఆట, బారకట్ట, పులికట్ట, బొంగరాలు వంటి రకరకాల క్రీడలను ఆడేవారం. ప్రస్తుతం టీవీలు చూడడం, క్రికెట్ ఆడడం వంటివి మాత్రమే పిల్లలు చేస్తున్నారు. ప్రభుత్వం ఈలాంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించి గ్రామీణ సాంప్రదాయాన్ని బతికించాలి..

## శ్రీశైల మల్లన్న ఖజానా మూటల దాపురికంలో.. సూత్రదారులేవరు..!?

శ్రీశైల మల్లన్న నీ ఖజానా మూటల దాపురికంలో అంతర్యం ఏమిటి స్వామి..? మూటల తరలింపు ఎలా జరపాలనుకున్నారుస్వామి..? నీ చెంత ఉన్నా శాశ్వత ఉద్యోగులకు ఇదే ఏమి దుర్బుద్ధి స్వామి..? ఏకంగా నీ మూటలకే ఎసరు పెట్టినట్లేనా స్వామి..? ఇంకా ఇందులో ఏమైన ఉందా స్వామి..? నీ ఖజానా మూటల దాపురికంలో సూత్రదారులేవరు స్వామి..? ఇరువురి జూనియర్ అసిస్టేంట్లు పనేనా స్వామి..? లేక తేర వేనుక ఇంకా ఏవరైన వీరిని ప్రోత్సహించారా స్వామి..? ఈ సమస్యపై దేవస్థానం నిగ్గు తెల్చిన ఉధ్యోగులు వీరేనా..? ఇంకా ఏవరినైన తప్పించే ప్రయత్నం చేసారా స్వామి..? విధుల నుండి తొలగింపు కాబడ్డ ఉధ్యోగులు విచారణలో ఏమి లోగుట్లు విప్పారు స్వామి..? అన్న ప్రశ్నలన్నింటికి మీరే నీ భక్తులకు సమాదానం చేప్పయ్యా...

**: ఇరువురి శాశ్వత ఉధ్యోగుల తొలగింపుతొ ముగింపుపలికనట్లేనా..?**



శ్రీశైలంప్రాజెక్టు, జూన్24, ప్రభాతవార్త
అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను తెలుగు రా ష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఈ క్రమంలోనే వారు మనస్సులో అనుకున్నంత ముదుపులు హుండిలో సమర్పించుకోని మ్రొక్కులు తీర్చుకుంటుటారు. గత నెల 27వ తేదిన దేవస్థానం అధికారులు శ్రీస్వామిఅమ్మవార్ల హుండిల లెక్కింపులు జరిపారు. అనంతరం మల్లన్న ఖజానాను స్థానిక భ్యాంకు ఖాతాల్లో జమచేయడం అనవాయితీ. జమ చేయాల్సిన మూటల్లో సోమ్మును దాపురికం చేయాల్సిన అవసరం ఏమై ఉండవచ్చు..? క్యాషియర్ వద్ద భద్రపరచడంలో అంతర్య ఏమిటి..? అన్నది క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. దీని వెనుక వీరి పై ఉండే అధికారులు ఏమైన వీరిని ఆదేశించి ఉండవచ్చిందిమో..? లేక వీరే ఆ పనికి పూనుకునారెమో...?అన్న విషయం లోతైన విచారణ చెసే ్త ఇంకా ఏమైన క్రొత్త విషాయాలు వెలుగు చూస్తాయోమో అన్న అనుమానాలు వినబడుచున్నాయి. శ్రీశైల క్షేత్రంలో ఉధ్యోగ విధులు నిర్వరి ్తంచే వారు ఏవరైన తప్పిదం చేసే ్త ముందుగా ప్రాధమిక విచారణగా దిగువ స్థాయి సిబ్బందిపైనే వేటు పడుతు ఉంటుంది. ఈక్రమంలోనే మల్లన్న ఖజానాను దాచిఉంచడం అంటే అశామాశా అయిన విషయం కాదు. అయితే శ్రీశైలందేవస్థానం ఉన్నతాధికారి ఇరువురి శాశ్వత ఉధ్యోగులను తాత్కలికంగా విధుల నుండి తప్పించి చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయం. ఇక వీరితోనే ముగింపు పలికినట్లేనా ఇంకా తెరవేనుక ఉన్నావారి కొసం ఏమైన అన్వేషన జరుగు తుందా అన్న అనుమానాలు కూడా లేకపోలేదు. క్షేత్రంలో బయటకి పోక్కే వాటిని అ శ్రీశైల మల్లన్ననే నిగ్గుతెల్చాల్సి ఉంది

## ౦ కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు.. కన్ను..!?

**: వ్యాపారం ముసుగులో ఆక్రమణలకు గురవుతున్న భూములు**

**: నంద్యాల టర్నింగ్ సమీపంలోని ఓ శాఖకు సంబంధించిన ప్రభుత్వ భూమిపై నిఘా ఉంచిన టింబర్ డిపో వ్యాపారులు**

**: ప్రభుత్వ ఆస్తులను నిలబెట్టుకోవడంలో ఆలసత్వం వహిస్తున్న అధికార యంత్రాంగం**

**: రియల్ఎస్టేట్ మాఫియా పనినేనా లేక వ్యాపారులా**








**ఆత్మకూరు, జూన్24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ భూములను కాపాడుకునే విదంగా అధికార యంత్రాంగానికి ఇది వరకే ఆస్థులను ఎక్కడెక్కడా ఉన్నాయో గుర్తించాలని అధికారులకు ప్రణాళికలు అందించాయి. అయితే ఒకవైపు రియల్ఎస్టేట్ మాఫియా, మరో వైపు భూకబ్జాదారుల వ్యాపారాలు ఆత్మకూరు పట్టణంలో ఉపందుకున్నాయి. అమరావతి రాజధానికి కర్నూలు – గుంటూరు 340సి జాతీయ రహదారి పనులు పూర్తి కావస్తున్న నేపధ్యంలో హైవే సమీపంలో భూముల విలువ అధికంగా మార్కెట్‌ధర పలుకుతుంది. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు నడిబొడ్డున జాతీయ రహదారికి అతి సమీపంలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిపై రియల్ఎస్టేట్ మాఫియా వ్యాపారులు కన్నేసిన్నట్లు సమాచారం. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో ఓ ప్రభుత్వ శాఖకుచెందిన భూమి దాదాపు రెండు ఎకరాలకు పైగా ఆ ప్రాంతంలో ఉన్న విషయం అధికారులకు తెలిసిందో లేదో ఇప్పటి వరకు తెలియదు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ స్థలాలలో కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ భవనాలు నిర్మాణ పనులు చేపట్టేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికి తెలిసిందే. ఏకంగా కోట్ల రూపాయాలు విలువ చేసే భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు పాకా వేశారని చెప్పవచ్చు. టిమ్మర్ డిపో పేరుతో ఆ స్థలంలో కలపను తరలించి త్వరలోనే అక్కడా కలపను ఏర్పాటు చేసుకునే విదంగా టిమ్మర్ డిపోకు కసరత్తు ప్రారంభమైన్నట్లు సమాచారం. ప్రభుత్వ భూములను, స్థలాలను కాపాడుకో వాల్సిన అధికార యంత్రాంగం చూసిచూడన్నట్లు వ్యవహరించడం ఇదే మొదటిసారి అని చెప్పవచ్చు. ఒకవైపు కబ్జాలు నియంత్రించే విదంగా కొందరు అధికారులు పనిచేస్తున్నప్పటికి మరికొందరు అధికారులు ఆశాఖతో కుమ్మకై ఏకంగా రెండు ఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు రియల్ఎస్టేట్ మాఫియా, వ్యాపారులు కలసికట్టుగా సిద్దమైన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఉపయోగపడే విదంగా ప్రభుత్వ భవనాలు నిర్మించాలే తప్పా భూకబ్జాదారులకు, రియల్ ఎస్టేట్ మాపియా కనుసైగలో ఎలా వెళ్తున్నాయి. అనే విషయం నేటికి అర్థం కావడం లేదు. ప్రస్తుతం ఆత్మకూరు ప్రాంతంలో భూమి విలువకు అధిక మార్కెట్ ధర రావడంతో ఈశాఖ భూమిని కాజేసేందుకు టిమ్మర్ డిపో పేరుతో వ్యాపారులు, రియల్ఎస్టేట్ మాఫియా, ముఠానేతల కన్ను ఈ భూమిపై ఉన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. అధికారులు విషయం తెలిసిన చర్యలు తీసు కుంటారా లేక చూసిచూడన్నట్లు కబ్జాదారులకు మద్దతు ఇస్తారా అనే విషయాని వేచి చూద్దాం.

## వావివరసలు మరిచిన కామాంధులు..!

**: కామంతో కన్ను మిన్ను కానక విజృత్వం**

**: తల్లి కూతురుతో అక్రమ సంబంధం**

**: అభం శుభం తెలియని సర్వేయర్.. సమాధి**

కర్నూలు ,జూన్24, ప్రభాతవార్త ప్రతినిధి :
ఆ ముగ్గురు కామంతో కన్ను మిన్ను కానక విస్తృత శృంగారానికి వ్యసనపరులు అయ్యారు ఒక ప్రబుద్ధుడు సభ్య సమాజం తలదించుకునేలా తల్లి కూతురితో అక్రమ సంబంధం ఒకేసారి ఆక్రమసంబంధం కొనసాగించారు స్త్రీ జాతి తలదించుకునే తల్లి కూతుర్లు ఒకే వ్యక్తితో శారీరక సంబంధం జరిపి సిగ్గుమాలిన పని చేశారు వీరి కామ క్రీడకు అడ్డుగా ఉన్నాడని అని స్వయంగా కట్టుకున్న భార్య హత్యకు పతక రచన చేసి దిగ్వి జయంగా అమలు చేసింది ప్రియుడు తో కలిసి భర్తను హనీమూన్ కి తీసుకెళ్లి హత్య చేసిన బెంగళూరుకు చెందిన భార్య ఉదంతం మరవక ముందే ఈ హత్య సంచల రేపుతుంది వివరాల్లోకెళితే విస్తీ పోయి నిజాలు వెలుగుచూస్తున్నాయి గద్వాలకు చెందిన సర్వేయర్ గంట తేజేశ్వర్ హత్య తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిల్చింది సర్వేర్గా మంచి జీవితాన్ని గడుపుతున్న తేజేశ్వర్ జీవితం అర్థాంతరంగా ముగిసిపోయింది పోలీసులు కుటుంబ సభ్యుల ద్వారా తెలుస్తున్న సమాచారం ఎవరికి ఎవరికైనా కన్నీరు పెట్టిస్తుంది పెళ్లి చేసుకుని జీవితమలో సెటిల్ అవుదామనుకున్నాడు తేజేశ్వర్ ఇందులో భాగంగా కర్నూలుకు కార్పొరేషన్ పరిధిలోని కల్లూరుకు చెందిన కెనరా బ్యాంకులో పని చేసి సుజాత కూతురు ఐశ్వర్య అలియాస్ సహస్రతో ఫిబ్రవరి 13న పెళ్లి నిశ్చయం జరిగింది అయితే అప్పటికే కర్నూలుకు చెందిన కెనరా బ్యాంక్ మేనేజార్ లో పనిచేస్తున్న వివాహితుడైన వ్యక్తి తిరుమలరావు తో అక్రమసంబంధం కొనసాగిస్తుంది ఈ ప్రబుద్ధుడు బ్యాంకు మేనేజర్ చల్లితే ఒకపక్క కూతురుతో మరోవైపు అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తూ ఉన్నాడు ఈ అక్రమ సంబంధం కొనసాగాలని పెళ్లి వద్దని తొలగించుకొని ఐశ్వర్య పెద్ద మాటలు పంచాయతీ పెట్టి మరీ తేజస్వితో పెళ్లి వద్దని రద్దు చేయించుకుంది ఐశ్వర్య పెళ్లి రద్దుతో తేజేశ్వర్ మానసికంగా ఆవేదన చెందాడు. తిరుమలరావు అక్రమ సంబందానికి అడ్డుతొలగిందని భావించిన అతను ఐశ్వర్యనీ అతని కుటుంబంలోకి తెచ్చుకున్నాడు కొన్నాళ్ళు తిరుమల్ రావు కట్టుకున్న భార్య నుండి కుంపటి రగిలి రగిలి ఐశ్వర్య కు అక్కడి నుండి తరిమేసింది ఇక ఏమి చేయాలో తోచుబాటు కాక...


• వివరాలు 2లో

# షాదిఖానానా.. దుర్గంధ ఖానానా..!

– కనీససౌకర్యాలకు నోచుకొని షాదిఖానా – షాదిఖానా కమిటీ నిర్వాహకులకు ఖజానాగా మారింది



**వెలుగోడు, జూన్ 24, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని షాదిఖానా దుర్గంధ షాదిఖానాగా మారిందని సోషల్ డెమొక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా నాయకులు ఫజివుల్లా అఫీష్ షఫీ, షేక్ బాషాలు అన్నారు. మంగళవారం ఎస్‌డిపి నాయకులు పట్టణంలోని షాదిఖానాను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలో మధ్యతరగతి నిరుపేదల శుభకార్యాలు చేసుకోవడానికి విశాలంగా నిర్మించిన షాదిఖానా కనీస సౌకర్యాలకు నోచుకోక, అధ్వాన్నంగా తయారైందన్నారు. దానికి నిదర్శనం షాదిఖానా నిర్మించి సుమారు 20 సంవత ్సరాలు గడుస్తున్నా ప్రారంభంలో వేసిన సున్నం నేటికి అలాగే ఉండడం దీనికిదే నిదర్శనం అన్నారు. శుభకార్యాలకు వచ్చిన మహిళలకు, మగవారికి టాయిలెట్లు, వాష్‌రూంలు ఉన్నా ఉపయోగంలోకి తేకపోవడం కమిటీ సభ్యుల నిర్లక్ష్యానికి నిదర్శం అన్నారు. షాదిఖానా యందు శుభకార్యాలు చేసుకునేవారు రూ.2500లు రోజుకు షాదిఖానా అభివృద్ధి మెయింటెన్స్ కింద కమిటీ సభ్యులు వసూలు చేస్తున్నారన్నారు. అవి మెయింటెన్ ్సకు ఉపయోగపడకపోగా కమిటీ సభ్యులకు ఖజాగా మారిందన్నారు. షాదిఖానాలో ఉదయం మాత్రమే శుభకార్యలు జరుపుకోవడానికి వీలుందని రాత్రి చేయించుకుంటే



లైంటింగ్ సౌకర్యం లేక అంధకార పరిస్థితి ఉంటుందన్నారు. ఎక్కడపడిన చెత్త అక్కడే ఉండడంతో హ్యాండ్‌వాష్‌చేసిన నీరు బయటకుపోక అక్కడ నిల ్వ ఉండడంతో షాదిఖానా పరిసరాల్లో దుర్వాస వెదజల్లుతుందన్నారు. షాదిఖానా యందు నూతనంగా డైనింగ్ ఉంది కానీ అందులో ఒక్క ఫ్యాన్ కూడ లేకపోవడంతో ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా షాదిఖానాలో వంటశాల లేకపోవడంతో వర్షాకాలంలో శుభకార్యాలు చేసుకునేవారు చాల అవస్థలుపడుతున్నారన్నారు. ఇప్పటికైనా షాదిఖానా కమిటీ సభ్యులు కనీస అవసరాలను ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో ఎస్డీపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈవిషయంపై ప్రస్తుత షాదిఖానా ప్రసిడెంట్‌ను అసర్ వజీర్‌ను వివరణ అడగ్గా తాను షాదిఖానా ప్రసిడెంట్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి తన సొంత నిధులతో హ్యాండ్‌వాష్, బాత్‌రూం మరమ్మత్తు పనులు చేయించడం జరిగిందన్నారు. తాను బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ప్రతిది జమా ఖర్చులు పక్కాగా ఉన్నాయన్నారు. తమ నాయకుడు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి షాదిఖానకు అవసరమైన సౌకర్యాల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు.

# ముక్కెల్ల గ్రామంలో పొలం పిలుస్తోంది

**తుగ్గలి, జూన్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్కల్ల గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు పొం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిచారు. మంగళవారం రైతు సేవా కేంద్రంలో జరిగిన ఈ పొలం పిలుస్తోంది సభకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రామచంద్ర హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఏవో సురేష్‌బాబు ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వేరుశెనగ విత్తనాల గురించి, అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా గూర్చి మరియు రైతుల సందేహా లకు వివరించారు. అనంతరం పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.



# ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేకదినోత్సవం

**ఆలూరు రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో అవగాహన కోసం మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. విద్యార్థులు మంచి ప్రవర్తనను కలిగి భావిభారత పౌరులుగా సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని ఎక్సైజ్ అధికారులు, ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. ఈ కార ్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఇన్‌స్పెక్టర్ లలితాదేవి, సబ్‌ఇన్‌స్పెక్టర్లు నవీన్‌కుమార్, షరీఫ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# డి.కొట్టాల, శ్రీరంగాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రుద్రవరం, జూన్ 24, ప్రభాతవార్త:** మండలంలోని డి.కొట్టాల, శ్రీరంగాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయధికారిణి జి.సుమతి మాట్లాడుతూ మొక్కజొన్న, వరిపైర్లలో అవసరం మేరకు మాత్రమే రసాయన ఎరువులు వాడాలన్నారు. అధిక మోతాదులో వినియోగించడం వల్ల చౌడు భూములుగ మారి దిగుబడి తగ్గుతాయన్నారు. అలాగే కౌలుకు సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సుమతి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణాధికారి రాజు, రైతుసేవ కేంద్రాల సిబ్బంది శ్రీకాంత్, గ్రామరైతులు, పాల్గొన్నారు.



# రీసర్వే పొరపాట్లకు రైతులకు విముక్తి

– ఎల్‌పిఎం సమస్యను రైతులు పరిష్కరించుకోండి – కోవెలకుంట్ల ఎంఆర్‌ఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

**కోవెలకుంట్ల, జూన్ 24, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డోన్ డివిజన్ పరిధిలో మండలాల్లోని రైతులు రీసర్వేలో భాగంగా రైతులకు చెందిన పొలములు జాయింటు ఎల్‌పిఎం నమోదు కావడం వల్ల ప్రభుత్వ వారు అందిస్తున్న పథకాలకు దూరమవుతున్నారని తెలుసుకున్న ప్రభుత్వం ప్రతిరైతుకు ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంలో ఉమ్మడి ఎల్‌పిఎం నుంచి వ్యక్తిగత ఎల్‌పిఎంగా మార్చుకొనుటకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసినట్లు కోవెలకుంట్ల తహశీల్దారు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో నంద్యాల జిల్లా డోన్ డివిజన్ పరిధిలోని అన్ని మండలంల రైతులు ఉమ్మడి ఎల్‌పిఎం కలిగి ఉన్నవారు తమ గ్రామసచివాలయం నందు ఈనెల 30లోగా రూ.50 సాధారణ రుసుము చెల్లించి గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామసర్వేయరుకు అందజేయాలని సూచించారు. తదుపరి సంబంధిత గ్రామ రెవెన్యూ ్య అధికారి ఉమ్మడి ఎంఎల్‌పిఎంను సబ్ డివిజన్ చేసిన వ్యక్తిగత ఎల్‌పిఎంగా నమోదు చేస్తారన్నారు. అప్పుడు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. నంద్యాల జిల్లా డోన్ డివిజన్ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరుతున్నారు.



# వైన్స్‌ల వద్దే.. సిట్టింగ్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అక్కడే మద్యం కొనుగోలు చేసి తాగుతుంటారు. అయితే రోడ్ల ముందు, లిక్కర్ షాపుల ముందు ఇలా మద్యం తాగకుండా ఉండేందుకు గతంలో పర్మిట్ రూమ్లకు అనుమతించారు. పర్మిట్ రూమ్ అంటే.. లిక్కర్ షాపు పక్కనే మద్యం తాగేందుకు ఉండే ఓ చిన్న గది. అక్కడ కుర్చీలు, బల్లలు వంటి ఏర్పాట్లు ఉండవు. కేవలం నిల్చొని మద్యం తాగేందుకు అనుమతి ఉంటుంది. అలాగే వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు, స్నాక్స్ వంటివి అందుబాటులో ఉంచుతారు. ఈ పర్మిట్ రూమ్ల ద్వారా లిక్కర్ షాపు యజమానులకు అదనపు ఆదాయం వచ్చేది. ఇక ప్రభుత్వం కూడా పర్మిట్ రూమ్ అనుమతి కోసం లక్షలు వసూలు చేసేది. అయితే నూతన మద్యం విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ పర్మిట్ రూమ్లను రద్దు చేశారు. అంతకు ముందు వైసీపీ హయాంలో ఈ నిర్ణయం తీసుకోగా.. కొత్త విధానంలోనూ దానిని అనుసరించారు. దీంతో ఆ మేరకు ప్రభుత్వం ఆదాయం కోల్పోయింది అయితే పర్మిట్ రూమ్లకు అనుమతి ఇస్తేలిక్కర్ షాపులు మినీబార్లుగా మారతాయనే ఉద్దేశంతో ప్రభుత్వం వాటికి అవకాశం ఇవ్వలేదు. అయితే ఇదే ఇప్పుడు తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. పర్మిట్ రూమ్ ల ద్వారా వచ్చే ఆదాయం సంగతి పక్కన బెడితే.. లిక్కర్ షాపుల వద్ద మద్యం తాగేవారు.. పర్మిట్ రూమ్లు లేకపోవటంతో ఇప్పుడు రోడ్లపైనే మందు తాగుతున్న పరిస్థితి. దీంతో మందుబాబుల కారణంగా అక్కడక్కడా సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఫిర్యాదులు కూడా అందుతున్నాయి. మరి ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందిస్తారా..? లేదా..? అన్నది వేచిచూడాల్సిందే మరి.

# వావివరసలు మరిచిన కామాంధులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తేజేశ్వర్ తనకు దక్కడనీ అతనికి ఒకానొక సమయంలో అతనికి కాల్ చేసింది తన తల్లికి నీకు కట్నకానుకలు ఇచ్చి పెళ్లి చేసేస్థోమత లేదని నంగనాచి లా వాపోయింది పలుసార్లు కాల్ చేసి తన దీన పరిస్థితికి అని అందుకే పెళ్లికి రద్దుకు నిర్ణయం తీసుకున్నామని ఈ మధ్య స్నేహితులు వద్దకు వెళ్లాలని తేజేశ్వర్ ని నమ్మపలికింది నమ్మిన అతడు తల్లిదండ్రులు వద్దన్నా తల్లి కూతుర్ల వ్యక్తిగత జీవితాలు సరిగా లేవని నచ్చ చెప్పినా అతను వినిపించుకోలేదు చివరికి మే 18 న భీమపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో వివాహమైంది తేజేశ్వర్ ఎన్నో కలలతో కాపురం గద్వాల్ లో పెట్టాడు తుల సంబంధం 90ఏళ్ళు ఆన్నట్లు ఐశ్వర్య బ్యాంకు మేనేజర్ తో ముందు మాదిరిగా సంబంధం ఫోన్ లో మార్గం పరిపాటి పెళ్లైన 29 రోజులకు సగానికి పైగా కర్నూల్ లో ఉంటూ తన అక్రమ సంబంధాన్ని కొనసాగించింది వీరికి అడ్డుగా ఉన్నాడని తేజేశ్వర్ హత్యకు కుట్రపన్నారు సర్వే అని నమ్మించి కారులోని హ త్య బ్యాంకు మేనేజర్ తిరుమల రావు, భార్య, ఐశ్వర్య తల్లి సుజాతలను కలిసి చేసే హత్యకు కుట్రపన్ని సుపారీ బ్యాచ్ పొలం సర్వే చేయాలని నమ్మబలికి ఈ నెల 17న తేజేశ్వర్ ను గద్వాల్ కార్లో నెక్కించుకొని బయలుదేరారు తొలుత ఇటిక్యాల మండలం మొగ్రలార్ రావు చెరువు వద్ద హత్య చేయాలని కానీ ఆ తర్వాత గద్వాల మండలం వీరాపురం పరిధిలోని కృష్ణస్వామి ఆలయం ప్రాంతంలో మరణలతో దాడి చేసి కారులోని హత్య చేశారు ఆ తర్వాత కృష్ణ నది లో మారినాయిధాలు తేజేశ్వర్ లాప్టాప్ లు సెల్ ఫోన్ పడవేసి తర్వాత శవాన్ని కారులో ఉంచుకొని అలంపూర్ భైరాపురం మీదుగా పంచలింగాల మీదుగా వచ్చి తిరుమల రావు సుపారి అందుకొని కర్నూలు మీదుగా నంద్యాల వైపు బయలుదేరారు పాణ్యం రాకమునకు తిమ్మరాజు పల్లె అటవీ ప్రాంతంలో శవాన్ని పడేసి పరారయ్యారు పోలీసులకు ఫిర్యాదు వే తేజేశ్వర్ ఈ నెల 17న బయటకు వెళ్లి తిరిగి రాలేదని గద్వాల పోలీసులు ఫిర్యాదుతో హత్యోదంతం వెలుగు చూసింది పోలీసులు తమదైన కోణంలో మూడు విభాగాలు లుగా విడిపోయి మిస్టరీ సేదించారు ఈ ముగ్గురి అక్రమ సంబంధం వె లుగు చూసింది భార్య ఐశ్వర్య ర...... మొగుడు తిరుమల రావు నాలుగు నెలలు వ్యవధిలో వేలసార్లు సమాధి జరిగినట్లు వెలుగు చూసి పోలీసులు విచారణ ఇస్తే పోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి తల్లి కూతుర్ల కటకటాల పాలై ఊచలు లెక్కిస్తున్నారు బ్యాంకు మేనేజర్ సూపర్ గ్యాంగ్ పోలీసులు ఆధ్వర్యంలో ఉన్నట్లు సమాచారం.

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయలు

: మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు : మంచినీటి వసతులు, మరుగుదొడ్లు, విద్యార్థుల సమస్యలపై పరిశీలన

**ఆత్మకూరు, జూన్24, ప్రభాతవార్త:** ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపధ్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మౌళిక సదు పాయాలు కల్పించే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, విద్యాకమిటి చైర్మన్ ఖాజా, విఆర్‌ఎస్పీ ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి, శాలిపైల్వాన్‌లు మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచినీటి ట్యాపులు, నీటి సరఫరా పాఠశాల ఆవరణంలో వర్షపునీళ్ళు నిలచిన ప్రదేశంలో మట్టి వేయడం, డ్రైనేజికాల్వలు, మరుగుదొడ్ల నిర్మాణం పనులపై ప్రత్యేక పరిశీలన చేశారు. విద్యార్థులకు వర్షాకాలంలో మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణితో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సమస్యలపై పిర్యాదు వచ్చిన మరుక్షణమే స్పందించిన కమీషనర్ రమేష్‌బాబు తక్షణమేపాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. వీరి వెంటా మున్సిపల్ ఏఈ షాహీద్, ఇంజనీరింగ్ వాటర్‌మెన్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

– సీపీఐ నాయకులు




**దేవనకొండ, జూన్24, ప్రభాతవార్త;** ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావులు ఆరోపించారు. మంగళవారం సీపీఐ పార్టీ నల్లచెలిమలశాఖ మహాసభలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద రంగన్న జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ర్యాలీగా వెళ్లి కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన శాఖ మహాసభల్లో వారు మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంలో భారతదేశంలో ప్రజలు ధనవంతులైనంత మాత్రాన దేశం అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులను అన్నివిధాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకుంటామన్నారు. అనంతరం శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో శాఖ కార్యదర్శిగా ఎర్రిస్వామి, సహాయ కార్యదర్శిగా చంటి, రమేష్‌తో పాటు మరో 15 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహులు, ఈడిగ రంగస్వామి, బరిగేల కిష్టన్న, గొల్ల నాగరాజు, బోయ లక్ష్మన్న, చాకలి దుబ్బన్న, నరసింహులు, భూపేష్, విజయ్, ఆనంద్ తదితరుడు పాల్గొన్నారు.

# స్నేహం అంటే ఇదేరా..!

: చిన్ననాటి సే ్నహితుడికోసం నివాసం ఏర్పాటు : ఒంటరిగా ఉన్న జీవితానికి అండగా స్నేహితులు : స్నేహానికి ఆదర్శంగా నిలిచిన పట్టణ పూర్వ విద్యార్థులు : నివాసాని ఏర్పాటు చేసిన 1986 – 87 పదోవ తరగతి స్నేహితులు : ప్రాణం కోసం విలువ ఇచ్చే స్నేహితుల జీవితం నేటి తరానికి ఆదర్శం



**ఆత్మకూరు, జూన్24, ప్రభాతవార్త:** ఒంటరిగా ఉన్న జీవితానికి అండగా నిలచి మేము ఉన్నామంటూ భరోసా కల్పించి కేవలం ఒంటరి జీవితంతో తమ జీవన శైలిని కొనసాగిస్తున్న నేపధ్యంలో సొంత ఇళ్ళు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పూర్వ స్నేహితుడి కోసం చందాలు సేకరించి ఆ జీవితానికి సొంత నివాసం ఏర్పాటు చేసి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు. ప్రాణం కోసం విలువ ఇచ్చే స్నేహితులు ఉన్నారని చెప్పడానికి ఇదే ఒక నిదర్శనం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో పూర్వ విద్యార్థులుగా పదవతరగతి 1986 – 87 మధ్యలో చదువును పూర్తి చేసుకోని వివిద ప్రాంతాలలో కొందరు ఉన్నత శిఖరాలకు చేరుకోని ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు సంపాదించుకోని నేడు తమతో పాటు చదువుకున్న స్నేహితుడు ఒంటరిగా ఉన్నారని గుర్తించిన పూర్వ విద్యార్థులు తనకు అన్ని విదాలుగా అండగా ఉంటామని మరో భరోసా కల్పించి ఒకఅడుగు ముందుకు వేశారు.’పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రాంమూర్తి, పూర్వ విద్యార్థులు నూర్ మహ్మద్ (హెడ్‌కానిస్టేబుల్) వలిబాష, ఖాజామియా, చిట్యాల రమణారెడ్డి, సోమశేఖర్, అష్రఫ్, సాధిక్, రామ్‌ప్రసాద్‌రెడ్డి, నాగరాజు, ఎలాక్ట్రానిక్ మీడియా ప్రతినిధి పేరుమళ్ళ చంద్రశేఖర్‌లు పదవతరగతి విద్యార్థి బాస్కర్‌కు రూ.60వేలతో నూతన ఇంటిని నిర్మించి ఆదర్శంగా నిలిచారు. పదవతరగతిలో కలసి చదివిన మిత్రుల కష్టాని బాధను తెలుసుకోని నేడు ఒంటరి జీవితంతో నిలిచిన బాస్కర్‌కు మనోధైర్యం నింపి మొకవోని దీక్షలాగా పూర్వ విద్యార్థులు అపూర్వ సహోదారులగా అన్ని విదాలుగా అండగా నిలిచి తనకు మేము ఉన్నామంటూ భరోసా కల్పించి స్నేహం అంటే ఇదేరా అని మరోసారి నిరూపించుకున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవిజయీంద్రతీర్థుల రథోత్సవం



**హుళగుంద, జూన్24, ప్రభాతవార్త:** ప్రత్యేక అలంకరణతో పూజలుందుకుంటున్న రాఘవేంద్ర స్వామి, విజయీంద్ర తీర్థుల మూల విరాట్లుమండల కేంద్రమైన హుళగుంద లోని స్థానిక కోటవీదిలో వెలిసిన శ్రీ విజయీంద్రతీర్థుల రథోత్సవ వేడుకలు మంగళవారం బ్రాహ్మణులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ విజయీంద్రతీర్థుల 411వ మహా ఆరాధనోత్సవం ముగింపులో భాగంగా జరిగిన ఉత్తరాధన కార్యక్రమం సందర్భంగా రాఘవేంద్రస్వామి, విజయీంద్రతీర్థుల మూల విరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శనివారం పూర్వరాధన, ఆదివారం ఏకాదశి, సోమవారం మధ్యరాధన పూజలు చేసిన బ్రాహ్మణులు మంగళవారం ఉత్తరాధన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం మూలవిరాటల్కు నిర్మల్య విసర్జన, సుప్రభాత సేవ, పంచామృతభిషేకం, తుళసి అర్చన పూజలు జరిగాయి. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా రమణీయంగా సాగింది ఈ రథోత్సవం లో భాగంగా సందర్భంగా భజనాలు, చిన్నారులు కోలాటా నృత్యాలు, బ్రాహ్మణుల నృత్యాలు భక్తులకు అలరించాయి అనంతరం భజన స్వస్తి వాచన, మహా నైవేద్య, తీర్థ ప్రసాద కార్యక్రమాలతో ఆరోధానోత్సవ కార్యక్రమాలు ముగింపు పలికారు కార్యక్రమానికి ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి బ్రాహ్మణులు హాజరైనట్లు విజయీంద్ర తీర్థుల సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

# వికలాంగులకు పరికరాల పంపిణీ

– పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి – మండల విద్యాధికారులు మొయినుద్దీన్, రాఘన్న



**మంత్రాలయం, జూన్24, ప్రభాతవార్త;** మండలంలోని వికలాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరికరాలను మంగళవారం పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారులు మొయినుద్దీన్, రాఘన్నలు తెలిపారు. ఎస్‌ఎస్‌ఏ తరపున మంజూరు చేసిన ఐదు రోలేటర్‌లు, రెండు వీల్‌చైర్‌లు, ట్రై సైకిళ్లు, బ్యాటరీ సైకిళ్లు, చెవిటి మిషన్, క్లచ్ ఎలబౌలు ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 మంది విద్యార్థులకు ఈ పరికరాలను అందించినట్లు చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పరికరాలను చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ టి కళ్యాణి, శివప్రసాద్, హెచ్‌ఎం రామ్మోహన్, సీఆర్‌పీ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ



**వెలుగోడు, జూన్ 24, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో ఎస్‌ఐ సురేష్ మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా వాహనాల తనిఖీల్లో సరైన పత్రాలు లేని పలు వాహనాలపై కేసులు నమోదుచేసి జరిమానాలు విధించారు. అలాగే మైనర్‌లు నడుపుతున్నర బండ్లను అదుపులోకి తీసుకొని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మొదట తప్పుగా భావించారు. మరోసారి తప్పులు చేస్తే కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు.

# జ్యోతిరావు పూలే బిసి బాలికల పాఠశాలలో 13 మంది ట్రిపుల్ ఐటికి ఎంపిక

**వెల్దుర్తి, జూన్24, ప్రభాతవార్త:** వెల్దుర్తి పట్టణ సమీపంలోని ఎంజెపి బిసి వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీలు 13 మంది ట్రిపుల్ ఐటికి ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ ఎం.షబానాబేగం తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ పదిమంది విద్యార్థినీలు ఆర్‌కె వల్లి క్యాంపస్‌కు, మరో ముగ్ ్గురు నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలుకు ఎంపికయ్యారన్నారు. తమ పాఠశాల నుంచి ఇంత మంది విద్యార్థినీలు ఎంపిక కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినీలను ఆమెతో పాటు ఉపాధ్యాయినీలు అభినందించారు.

# సచివాలయ ఉద్యోగులు మండల విస్తరణాధికారికి వినతిపత్రం



**పగిడ్యాల, జూన్ 24, ప్రభాతవార్త:** మండలంలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగస్తులు మంగళవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాయాల ఉద్యోగస్తుల బదిలీలలో ఉన్న నియమాలమేరకు గత బదిలీలలో ఉన్న నియమాలు మేరకు సొంత మండలంలో బదిలీలు చేపట్టుటకు సచివాలయ ఉద్యోగస్తులకు అవకాశం కల్పించాలన్నారు. అదేవిధంగా పదోన్నతి చానల్ ను కల్పించాలనీ నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్యకు సమర్పించిని వినతిపత్రంలో సచివాలయ ఉద్యోగస్తులు సమస్యలను పరిష్కరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఎంపిటిసిలకు గౌవర వేతనం ఇవ్వలేని ప్రభుత్వం



**పత్తికొండ, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంపిటిసిలకు గౌరవ వేతనం ఇవ్వడంలో ఘోరంగా విఫలమైందని హోసూరు ఎంపిటిసి నెట్టేకల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు దాదాపు సంవత్సరం కావస్తున్న స్థానిక సంస్థ ఎన్నికల్లోల ప్రజల చేత ఎన్నుకొబగడిన వంటి ఎంపిటీసీలకు గౌరవ వేతనం అంధించడంలో విఫలమైందని ఈ నిధులను ప్రభుత్వం సొంత ప్రయోజనాలకు వాడుకోవడం జరుగుతున్నదని తెలిపారు. కావున కూటమి ప్రభుత్వం ఇప్పటికైన స్పంధించి గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు..

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరుపుకుందాం



**ఆస్పరి, జూన్ 24, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జూలై 7వ తేదీన ఘనంగా నిర్వహించుకుందామని జిల్లా ఇంచార్జ్ పులికుంట్ల గోపిమాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంజప్ప పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో చిన్న సంజన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలోని మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి 31వ సంవత్సరాల ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ది చెందాలని, గతంలో కులం పేరు చెప్పుకునేందుకు సిగ్గుపడే మాదిగ జాతి నేడు పేరు పక్కన కులం పేరు పెట్టుకున్నామని సగర్వంగా చెప్పుకోవడం గర్వకారణమని వారు తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి మండ అధ్యక్షులు పులికర్ణకర్, పరమేష్, నాగరాజు, గోవిందు, జైపాల్, హానుమంతు, కోదండ రాముడు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వెలుగోడు, జూన్ 24, ప్రభాతవార్త:** వెలుగోడులో పొలం పిలుసో ్తంది కార్యక్రమం ఏవో స్వాతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు కార్డులను తమ రైతు సేవా కేంద్రాల సిబ్బంది మరియు విఆర్వోలను సంప్రదించి తీసుకోవాలన్నారు. అలాగే కందులు ఎల్‌ఆర్‌జి–52, మినుములు, విత్తనాలు మినీ కిట్లు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

# మాదక ద్రవ్యాలు వినాశనానికి దారి తీస్తుంది..

- మాదక ద్రవ్యాలను సమిష్టిగా నిర్మూలించాలి..
- మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన..
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి..

**కోసిగి, జూన్ 24, ప్రభాతవార్త**

మాదక ద్రవ్యాలు అనేవి మనిషి జీవిత వినాశనానికి దారి తీస్తుందని, దీనిని సమిష్టిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని కోసిగి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌సిఐ భార్గవరెడ్డి పిలుపు నిచ్చారు.. మంగళవారం కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునిర్వహిస్తున్న అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ఈ రోజు ఈ పాఠశాలలో ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, జిల్లా ఎక్సైజ్



సూపరింటెండెంట్ సుధీర్ బాబుల ఆదేశాల మేరకుయువతలో మాదక ద్రవ్యాలను సేవించడం వల్ల కలిగే అనార్థల గురించి తెలియజేస్తున్నా మన్నారు.. అలాగే మాదక ద్రవ్యాలను తీసుకుంటే జరిగేపరిణామాలు, చట్ట పరంగా శిక్షలు గురించి విద్యార్థులకు తెలియజేసారు.. ముఖ్యంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలు తీసుకోకుండా మత్తుకు బానిసలు కావద్దన్నారు..సమాజంపై అధికారులుగా మాకు ఎంత బాధ్యత ఉందో దేశ పౌరులుగా మీకు అంతే బాధ్యత ఉంటుందని విద్యార్థులకుగుర్తు చేసారు..నాటుసారా, మాదక ద్రవ్యాలుపై ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే తమ ఫోను కు సమాచారం అందించాలన్నారు..సిఐ ఫోన్‌నెం:9492946064, అలాగే 9492021479లకు సమాచారం ఇవ్వాలని ప్రతి ఒక్కరు సమాజంపై బాధ్యత గత పౌరులుగా ఉండాలని,ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు నాగేంద్ర, కార్తీక్, కానిస్టేబుళ్లు భరత్, మునిరంగడు, తిక్కయ్య మోడల్ స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# క్రీడాకారులను ప్రోత్సహించాలి : బీసీ రాజారెడ్డి

: ఘనంగా అంతర్జాతీయ ఒలంపిక్ డే

: ర్యాలీని ప్రారంభించిన బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె రూరల్ జూన్ 24 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరి మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు నెహ్రూ సీబీఎస్ఈ హై స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి పట్టణంలో నెహ్రూ స్కూల్ విద్యార్థులు ఒలంపిక్ డే రన్ ర్యాలీని నిర్వహించారు. ముందుగా బీసీ రాజారెడ్డి, నెహ్రూ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు




కోడూరు రవితేజా రెడ్డిలు ఒలంపిక్ టార్చ్ వెలిగించి ఒలంపిక్ డే రన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి , కరస్పాండెంట్ కోడూరు హరినాద్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు కోడూరు రవితేజా రెడ్డి, ప్రిన్సిపాల్ కోడూరు కమల్ తేజారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ ఒలంపిక్ డే దినోత్సవాన్ని జూన్ 23వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. ఆధునిక ఒలంపిక్ క్రీడల పుట్టుకకు గుర్తుగా అదే విధంగా ప్రపంచ దేశాల ఐక్యత సామరస్యానికి ప్రత్యేకగా ఒలంపిక్ డే ను నిర్వహిస్తారన్నారు. ప్రజలను ఒలంపిక్ క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించడం మరియు వివిధ క్రీడా కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం కోసం జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొని మరెన్నో పథకాలు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నుసి విష్ణువర్ధన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీగా ఏడాది పూర్తి చేసుకున్న బస్తిపాడు నాగరాజు



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 23 ప్రభాతవార్త:**

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేసి ఏడాదైన సందర్భంగా జిల్లాలోని పలు చోట్ల టిడిపి నాయకులు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు... కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేసారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల వారు ఆధరించడంతోనే తాను ఎంపీగా గెలుపొందానని, తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎప్పటికి రుణ పడి ఉంటానన్నారు.. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, విద్యాసంస్థల అధినేత చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# టిడిపికి మరో భారీ షాక్.. గురు రాజారావు రాజీనామా

**నందవరం, జూన్ 24, ప్రభాతవార్త:**

పార్టీ కోసం పార్టీ సిద్ధాంతం కోసం అను నిత్యం పోరాడేటటువంటి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దేశాయి నెట్వర్క్ అధినేత గురురాజారావు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. మంగళవారం వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని అభివృద్ధి జరగాలన్న తెలుగుదేశం పార్టీలోనే జరుగుతుందన్నారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ రామన్నగౌడ్ దేశాయి, నెట్వర్కు యువ నాయకులు షాదిక్, కల్లెల శివ, దానియేలుతో పాటు సుమారు మండలంలో 250 మంది తెలుగుదేశ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న ఆయన పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి టిడిపి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న వ్యక్తి ఈ రోజు రాజీనామా



ప్రకటించడం మండల ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరానికే నందవరం తెలుగుదేశం పార్టీలో మొన్నటికి మొన్న మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాధవరావు దేశాయ్ రాజీనామా చేసినట్లు తెలిపారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి ఉన్నటువంటి దేశాయ్ కుటుంబం తెలుగుదేశం పార్టీకి దూరమైనట్లే . గురురాజ దేశాయ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని రిజిష్టర్ పోస్టు ద్వారా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి పంపినట్లు మీడియాకు తెలియజేశారు. ఈ రాజీనామాలపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠాం ఎలా స్పందిస్తుందో నష్ట నివారణ చర్యలు చేపడుతుందో చూడాలి.

## మొహరం పండుగ నిర్వహణకు రూ.10లక్షలు కేటాయించిన ప్రభుత్వం

**నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**




బనగానపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరులకు పవిత్రమైన మొహరం పండుగ నిర్వహించుకునేందుకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రూ.10లక్షలు కేటాయించింది. రాష్ట్రరోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి ప్రత్యేక చొరవతో మొహరం పండుగను అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు జిఓ తెస్తూ రూ.10లక్షలు కేటాయించడంపై బనగానపల్లెలోని ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ బిసి.జనార్దనరెడ్డి, కూటమి ప్రభుత్వానికి రాష్ట్రన్యాయశాఖ ముస్లింమైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేయాలి

- జలవనరులశాఖకు బొజ్జా లేఖ



**నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**

ఎగువన వర్షాలు కురిసిన కారణంగా రిజర్వాయకు నీటిఇ ప్రవాహం మొదలై 857 అడుగుల స్థాయికి శ్రీశైలం రిజర్వాయరులో కృష్ణా జలాలు చేరిన నేపథ్యంలో పోతిరెడ్డిపాడు, మల్యాల ఎత్తిపోతల పథకాల నంచి రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో రాయలసీమ ప్రాజెక్టులను నీటి విడుదల చేయాలని కోరుతూ జలవనరులశాఖ చీఫ్ ఇంజనీరు, కర్నూలు వారికి మంగళవారం మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు. ఈ కార్యక్రమంలో కెసికెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కంరామసుబ్బారెడ్డి, ఉప్పలపాటిబాలీశ్వంరెడ్డి, వైయస్‌రెడ్డి. న్యాయవాది సయ్యద్ అసదుల్లా, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకరరావు, భాస్కరరెడ్డి, మహమ్మద్ ఫర్వేజ్, కొమ్మాహరి, జానోజాగో కన్వీనర్ మహబుబ్‌బాష, రాఘవేంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల దృష్టి సారించాలి..

- మాదకద్రవ్యాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు
- ఎక్సైజ్ సీఐ లలిత



**ఆలూరు, జూన్24, ప్రభాతవార్త;**

విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నతంగా రాణించాలని ఆలూరు ఎక్సైజ్ సీఐ లలిత, ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి సూచించారు. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలైన గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు తదితర వాటి వల్ల జీవితాలు నాశనమవుతాయన్నారు. వాటికి జోలికి ఎవరూ వెళ్లకూడదన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్, షరీఫ్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒపెన్ స్కూల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్

**నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**

విద్యపట్ల ఆసక్తి ఉన్నవారు ఒపెన్ స్కూల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యావంతులు కావాలని జిల్లా రెవెన్యూ య అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడీయోకాన్ఫరెన్స్ హాలులో పదవతరగతి, ఇంటర్మీడియట్ ఒపెన్‌స్కూల్ ప్రవేశాలపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్షాసమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి సార్వత్రిక విద్యాపీఠం దూరవిదా వ్యవిధానంలో పది, ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యాపీఠం నుంచి పొందే సర్టిఫికెట్లు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందినవన్నారు. ఈనెల 12నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్నారు.జూలై 30లోగాదరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రూ.200 అపరాధ రుసుంతో ఆగస్టు 1నుంచి 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చునని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిఇఒ జనార్దనరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బదిలీ సర్వసాధారణం



**చాగలమర్రి, జూన్ 24, ప్రభాతవార్త**

ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని ప్రాంతీయ పశువైద్యశాల సంచాలకులు వరప్రసాద్ పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాంతీయపశువైద్యశాలలో చాగలమర్రి, ఉయ్యాలవాడ మండలాల్లో బదిలీపై వెళ్తున్న వారికి, బదిలీపై వచ్చిన వారికి మంగళవారం సన్మానసభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న వారు చేసిన సేవలు అమోఘమన్నారు. బదిలీపై ఉయ్యాలవాడ మండలం అల్లూరుకు వెళ్తున్న ముత్యాలపాడు పశువైద్యాధికారి సాయిబాబాను, చాగలమర్రి పశువైద్యశాలలో బదిలీపై వెళ్తున్న ఎల్ఎస్ఏ కోటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు పుల్లయ్య, దీప, రవీంద్ర, నాగశైలజ, పశువైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా బట్టీలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు..

- 450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- సారా బట్టి నిర్వాహకులపై ఉక్కుపాదం మోపుతాం..
- ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరిక



**ఆదోనిలీగల్, జూన్24, ప్రభాతవార్త;**

సారా బట్టి నిర్వాహకులపై ఉక్కుపాదం మోపుతామని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం ఆదోని సమీప కొండల్లో సముద్రపు కుంట ఏరియాలో ఎక్సైజ్ సిబ్బందితో కలిసి నాటుసారా బట్టీలపై దాడులు చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సైదుల్ మాట్లాడుతూ ఈ దాడుల్లో 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. బెల్లం తయారీ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామన్నారు. ఎక్సైజ్‌శాఖ పరిధిలో ఎక్కడైనా సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ మద్యం రవాణణ చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుని జిల్లా బహిష్కరణ చేస్తామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులకు అండగా ఉంటాం

: మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి భరోసా



**నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల నియోజకవర్గంలో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబసభ్యులను మంగళవారం మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి పరామర్శించి బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నంద్యాల జిల్లా గుంతనాల గ్రామానికి చెందిన బొప్పనాగేంద్రపుల్లమ్మ దంపతుల కుమార్తె గోస్పాడు మండలం తేళ్లపురి గ్రామసచివాలయ సెక్రటరీ అయిన బొప్పసుజాత బ్రెయిన్ డెడ్ అయిన ఈ లోకాన్ని విడిచిపోతూ మరో ఎనిమిది మందికి తన అవయవాలను దానం చేసి జీవం పోసిందన్నారు. ఈమేరకు గుంతనాల గ్రామంలో మృతురాలి తల్లిదండ్రులను మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నంద్యాల పట్టణం 21వ వార్డులో ఇటీవల మృతిచెందిన వైకాపా కార్యకర్త సుబ్బరాయుడు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంటన వైకాపా నాయకులు రాజారెడ్డి, జనార్దనరెడ్డి, వేణుసుబ్బరాయుడు, అనిల్, అమృతరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ వంశీనాథ్



**దేవనకొండ, జూన్24, ప్రభాతవార్త;** ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, సైబర్ నేరాలబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని దేవనకొండ సీఐ వంశీనాథ్ అన్నారు. మంగళవారం రాత్రి దేవనకొండ పట్టణంలో ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌కు వచ్చే ఓటీపీలను, తెలియని లింకులను క్లిక్ చేసి మోసపోరాదన్నారు. మొబైల్‌ను పరిమితంగా వాడాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని, మోటార్ బైకులపై వెళ్లే వారు హెల్మెట్‌లను ధరించాలన్నారు. రోడ్లపై నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్‌కోతలతో.. ఇబ్బంది పడుతున్నాం

**వెల్దుర్తి, జూన్24, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలో గంటల తరబడి విద్యుత్‌కోతలు విధించడంతో తాము ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇక వ్యాపరస్తులు,దుకాణదారులు,పరిశ్రమల యజమానులు సైతం చాలా అవస్తలు పడుతున్నామని పేర్కొన్నారు.విద్యుత్‌కోతలు ఎప్పుడప్పుడు విధిస్తారో తమకు ముందుగా సమాచారం ఇవ్వాలని వారు కోరారు.ఈ విషయంపై విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్‌కోతలు లేకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు అన్నారు.

## వెల్దుర్తిలో తాగునీటికి కటకట..

- త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజల వేడుకోలు

**వెల్దుర్తి, జూన్24, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని పలు వార్డులలో గ్రామపంచాయతీ వారు వదులుతున్న కొళాయిలకు నీరు రాక పోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.పట్టణంలోని పలువార్డులలో 5,7,10,15 రోజులకు ఒకసారి త్రాగునీరు వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.ఈ విషయంపై త్రాగునీరు వదిలే వారిని అడిగితే పైపులైన్‌లు పగులుతున్నాయని చెప్తున్నారన్నారు.నీళ్లు పుష్కలంగా ఉన్నను తమకు ఈ ఇబ్బందులు ఎందుకు అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ,మండల అధికారులు స్పందించి పట్టణ ప్రజలకు త్రాగునీటిని వదిలేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం, మాదక ద్రవ్యాలకు స్వస్తి పలకండి

ఎక్సైజ్ సిఐ విజయకుమార్



**ఆళ్లగడ్డ, జూన్ 24, ప్రభాతవార్త:**

మద్యం మాదక ద్రవ్యల వ్యసనముల నుండి విముక్తి పొంది తమ జీవితాల్లో వెలుగును నింపుకోవాలని ఎక్సైజ్ సిఐ విజయకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో నషా ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా మద్యం మాదక ద్రవ్యాల వ్యాసనాలు విడాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సిఐ విజయకుమార్ మాట్లాడుతూ మద్యం ఒక వ్యసనమని ఈ వ్యసనం ద్వారా ఎన్నో కుటుంబాలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. డ్రగ్స్ వ్యసనానికి బానిస అయిన యువత తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. మన తండ్రులు మద్యానికి బానిసలు కావడం వల్ల మన కుటుంబాలు చీకటిలో జీవిస్తున్నాయన్నారు. యువత మద్యం, మాదకద్రవ్యాల వంటి వ్యాసనాలకు అలవాటు పడకుండా వాటికి స్వస్తి పలికి మన బ్రతుకు చీకట్లకు విముక్తి కలిగించే విధంగా అందరు జీవించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సరస్వతి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## 26న ప్రభుత్వ డిగ్రీ కళాలలలో జాబ్ మేళా

**నందికొట్కూరు, జూన్ 24, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భారీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత తెలిపారు. మంగళవారం జాబ్‌మేళాకు సంభంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ జాబ్‌మేళాలో 10ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. ఇందులో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బిటెక్, ఫీజి చేసిన వారు అర్హులని కావున ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివద్ది అధికారి వి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## యాగంటి దేవస్థానం నూతన ఈవోగా పాండురంగారెడ్డి

**బనగానపల్లె, జూన్ 24,ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలో ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం ఇంచార్జీ కార్యనిర్వాహకుడిగా పాండురంగారెడ్డిని నియమించారు. ఈమేరకు మంగళవారం ప్రస్తుత ఈవో చంద్రుడు నుంచి నూతన ఈవో పాండురంగారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన బేతంచెర్ల మండలంలో శ్రీగణమద్దిలేటిస్వామి దేవస్థానం ఈవోగా పనిచేసి దేవస్థానం అభివృద్ధికి కృషిచేశారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.5.28 కోట్లు



**మంత్రాలయం, జూన్24, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి జూన్ నెలకు గానూ రూ.5.28 కోట్లు హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. 35 రోజులకుగానూ ఈ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. నగదు లెక్కించడం పూర్తి అయ్యిందన్నారు. కాయిన్ల రూపంలో రూ.15,34,580 రాగా, నోట్ల రూపంలో రూ.5,13,04,958 వచ్చిందని, మొత్తం నగదు రూ.5,28,39,538గా ఉందన్నారు. బంగారం 43 గ్రాములు, సిల్వర్ 01 కేజీ 837 గ్రాములు వచ్చినట్లు మఠం మేనేజర్ తెలిపారు.